**విశ్వసేన వాయిస్, దిన పత్రిక**

లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో
జిల్లాల, నియోజకవర్గాల మరియు మండల
వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నంబర్:
9440701703

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com

# విశ్వసేన వాయిస్

VISWASENA VOICE TELUGU DAILY

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 367 మంగళవారం 20 - 05 - 2025 ఎడిటర్ : ఎం రవీందర్ సెల్ : 9440701703 పేజిలు : 06 వెల : 04



# ఆపరేషన్ సందూర్‌తో పాక్ కుయుక్తులు

విశ్వసేన వాయిస్, మే 19, న్యూఢిల్లీ: పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి

- స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం
- తిప్పకొట్టిన భారత సైన్యం

2

# ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

- ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు



2

విశ్వసేన వాయిస్, మే 19, హైదరాబాద్: అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



2

విశ్వసేన వాయిస్, మే 19, అమ్రాబాద్: భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల

# జడ్జిలందరికి సమానంగా పెన్షన్

- కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం



2

విశ్వసేన వాయిస్, మే 19, న్యూఢిల్లీ: అదనపు న్యాయమూర్తులతో సహా హైకోర్టు న్యాయమూర్తులందరికీ పూర్తి స్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని సోమవారం నాడు ఆదేశించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షలు పెన్షన్ చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండటంపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఉద్యోగంలో చేరిన తేదీ, వారు అడిషనల్ జడ్జిలుగా రిటైర్ అయ్యారా, ఆ తర్వాత పర్మనెంట్ పోస్టులు ఇచ్చారా? అనే దానితో ప్రమేయం లేకుండా జడ్జిలందరికీ పూర్తి పెన్షన్ చెల్లించాలని జస్టిస్

# పథకాల అమలులో పారదర్శకత ముఖ్యం

- క్షేత్రస్థాయిలో ప్రజలకు పథకాలు చేరాలి
- కార్యక్రమాల అమలుకు మళ్లీ ఆకస్మిక తనిఖీలు
- సమీక్షలో అధికారులతో సిఎం చంద్రబాబు



2

విశ్వసేన వాయిస్, మే 19, అమరావతి: పథకాల అమలుతీరును, అధికారుల పనితీరును బేరీజు వేస్తానని, ఇందుకోసం మళ్లీ ఆకస్మిక తనిఖీలు తప్పవని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే నెల 12 నుంచే ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# జర్నలిస్ట్ ల జాతరను విజయ వంతం చేయాలి

## టీయూడబ్ల్యూజె, టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, చిర్రా రవి



**విశ్వసేన వాయిస్, మే 19, ఖమ్మం:** టీయూడబ్ల్యూజె, టీజేఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు ఖమ్మం జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలని టీయూడబ్ల్యూజె, టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2001 మేలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించిందన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి రాష్ట్రంను సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. యూనియన్ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హైదరాబాద్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు. ఈ జాతరకు మన నగరంతో పాటు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశం లో యూనియన్ జిల్లా నాయకులు, ప్రశాంత్ రెడ్డి, రజినీకాంత్, ఉదయ్ ఉపేందర్, నాగయ్య, జగదీష్, అశోక్, చక్రవర్తి, శ్రీధర్, శర్మ, గుద్దేటి రమేష్, బాబు హరీష్, కొరకొప్పుల రాంబాబు, కోటేశ్వరరావు, గోపి, వెంకటకృష్ణ, సాయి, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు వీరనారీమణుల ఫిర్యాదు



**విశ్వసేన వాయిస్, మే 19, ఖమ్మం:** జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ కు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రఘునాథపాలెం, పువ్వాడ ఉదయ నగర్ కాలనీకు సంబంధించిన పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో జరిగిన అక్రమాలు, అదేవిధంగా భూకబ్జాల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో ప్రభుత్వ భూముల కేటాయింపులో అనేక అవకతవకలు జరిగాయని, అనహరులకే ఇళ్ల స్థలాలు లభించాయని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్, ఆమె భర్త బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిద్ధయ్య లు గ్రామ కార్యదర్శి తో కలిసి చేసిన అవినీతి పై అనేక ఫిర్యాదులు చేశామని జిల్లా కలెక్టర్ కు సమర్పించిన ఫిర్యాదు పత్రంలో ఆరోపించారు. అసైన్ భూములలో కూడా అన్యాక్రాంతానికి దిగిన వీరిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. వాడ ఉదయ్ నగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో కమ్యూనిటీ హాలు ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీ ప్రభుత్వ స్థలాల లో బోర్డు లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా ఉపాధ్యక్షులు విజయ, నాయకులు త్రివేణి, జ్యోతి, లలిత, లక్ష్మి, శారద, సరోజిని, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# సినీ సంగీత విభావరి కరపత్రం మరియు పోస్టర్ ఆవిష్కరణ



**విశ్వసేన వాయిస్, మే 19, ఖమ్మం:** స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 102 వ జయంతి మరియు స్వర మాలిక కల్చరల్ అసోసియేషన్ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28 బుధవారం సాయంత్రం 6 గం ల నుండి జరగబోయే ఆ పాత మధుర గీతాల "సినీ సంగీత విభావరి" పుణ్యభూమినాదేశం నమో నమామి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ మరియు కరపత్రాల ఆవిష్కరణ స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున్ మన్నేపల్లి చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఇసనపల్లి నగేష్, గాయకులు వి. వి రెడ్డి, ఇంద్రనోమిక సంగీత నాట్యాలయం అధినేత శ్రీ ఎస్ వి రమణ, మధు ఈవెంట్స్ మధు, కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగపురుషుడు, కారణ జన్ముడు, కళామతల్లి ముద్దుబిడ్డ, తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న ఎన్టీఆర్ సేవలను స్మరించుకోవడంలో భాగంగా ప్రతి ఏటా తమ సంస్థ తరపున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాటిలో భాగంగా "పుణ్యభూమి నాదేశం నమో నమామి" సినీ సంగీత విభావరి మరియు, ఇంద్రనోమిక చిన్నారుల నాట్య ప్రదర్శన, వల్లభికి చెందిన నాగేశ్వర రావు బృందం చే నాదస్వర కచేరీ ఏర్పాటుచేయడం జరిగింది. అంతేగాక ఉదయం 9 గం. ల నుండి సాయంత్రం 5గం.ల వరకు స్థానికగాయకులచే "సినీ గీతాల హంగామా " ఏర్పాటు చేయడం జరిగింది. కావున కళా కారులు, కళాపోషకులు, కళాభిమానులు, కవులు, గాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆకాంక్షించారు.

# ఆదర్శనేత అధ్యయనశీలి కామ్రేడ్ సుందరయ్య. సిపిఎం



**విశ్వసేన వాయిస్, మే 19, ములుగు:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలి కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ ములుగు మండల కార్యదర్శి గఫూర్ లు కొనియాడారు. పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు. సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు. నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యద్వర్గ సభ్యులు పొదిల్ల చిట్టి బాబు, జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, నాయకులు గుండెబోయిన రావిగౌడ్, కొర్ర రాజు, రత్నం.ప్రవీణ్, కలువల రవీందర్, సాదు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే సుందరయ్యకు ఘన నివాళి




**విశ్వసేన వాయిస్, మే 19, ఖమ్మం:** సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత,పేదల పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి జరిగింది. మొదట సుందరయ్య విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా విప్లవజోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారత్, పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా జోక్యాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు. భారత్, పాకిస్థాన్ కంటే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎలా ప్రకటన చేశారో వివరించాలని కేంద్రాన్ని కోరారు. భారత్, పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సమస్యలపై మూడో పక్షం మధ్యవర్తిత్వం వహించడం అవాంఛనీయమని అన్నారు. ట్రంప్ కు మోడీ దాసోహామైనట్లు వివరించడం సిగ్గుచేటన్నారు. దేశీయంగా ఉన్న సమస్యలను పొరుగు దేశాలతో ఉన్న సమస్యలను అంతర్జాతీయం చేయడం ఆమోదయోగ్యం కాదని, పొరుగు దేశాలతో నెలకొన్న సమస్యలను చర్చల ద్వారా పరస్పరం ఆమోదయోగ్యమైన పద్ధతిలో పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. కాల్పుల విరమణపై అందరికంటే ముందుగానే అమెరికా అధ్యక్షుడు ఎలా ప్రకటించారో ప్రభుత్వం వివరణ పార్లమెంట్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాల్పులకు విరమణకు, దేశ భద్రతకు సంబంధించిన అంశాలు, ఆందోళనలను పరిష్కరించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ, సామరస్య జీవనాన్ని కాపాడటమే సుందరయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. పార్టీ విధానం పట్ల వినయ విధేయతలు, నిరాడంబర జీవితం, ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండటం వలన సుందరయ్య అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడయ్యాడని అన్నారు. ప్రజల మనిషిగా, ప్రజల కోసం చివరి వరకూ జీవించి ప్రజా పోరాటాలకు ప్రాధాన్యతనివ్వడంతోపాటు, సామాజిక పోరాటాలకు, సేవా కార్యక్రమాలకు కూడ అంతే ప్రాధాన్యతను సుందరయ్య ఇచ్చాడని అన్నారు. శ్రమను గౌరవించే సమాజం ఏర్పాటుకు అవిరళ కృషి చేసారని, స్త్రీలను కించపర్చడం, కులాధిక్యత భావాలను ఉపయోగించుకొని దళితులను, బలహీనవర్గాలను పీడిరచే చర్యలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పార్టీని, కార్యకర్తలను కాపాడుకోవటంలో వివిధ ఎన్నికల సందర్భంగా వచ్చిన ప్రతికూల ఫలితాలలో సైతం కార్యకర్తలను నిలబెట్టడంలో సుందరయ్య కీలకపాత్ర పోషించారన్నారు. మార్క్సిజం పట్ల ఎంచుకున్న లక్ష్యం పట్ల సుందరయ్య స్పష్టతతో వుండి ఉద్యమాన్ని నిర్మాణం చేశారన్నారు. పార్టీని, ప్రజా సంస్థలను, సంఘాలను పోరాట కార్యక్రమాలతో పాటు, ప్రజాసంక్షేమం, సేవా కార్యక్రమాలు చేయాలని, సుందరయ్య చూపిన బాటలో పయనం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తూ దళితులపైన, మైనార్టీలపైన దాడులు చేస్తున్నదని అన్నారు. దేశానికి మతతత్వ రాజకీయాలు చేటు అని ఆరోజే చెప్పారని, నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని, చివరకు ఉగ్రవాద దాడులను కూడా మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నాయని, రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించటమే సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, యం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, బండారు రమేష్, నందిపాటి మనోహర్, తుమ్మ విష్ణువర్ధన్, మెరుగు రమణ, జిల్లా నాయకులు పగడాల నాగేశ్వరరావు, జి.సుధాకర్, ఎస్.డి.జావీద్, టి.ప్రవీణ్, వీరారెడ్డి, జిల్లా ఉపేందర్, బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు, ఎస్.కె.అఫ్జల్, నెల్లూరి వీరబాబు, వాసిరెడ్డి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# జల్లేపల్లి సెంటర్ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## సిపిఎం ఆధ్వర్యంలో రైతుల రాస్తారోకో



**విశ్వసేన వాయిస్, మే 19, తిరుమలయపాలెం:** మండలం జల్లేపల్లి గ్రామంలో వరి రైతులు వడ్లను ఆరబోసి నెల రోజులు కావస్తున్న ఇంతవరకు ప్రభుత్వం స్పందించి కొనుగోలు చేయకపోవడం దారుణమని కింటాకు 7 కేజీల తరుగు తీయటం అన్యాయమని దీన్ని నిరసిస్తూ జల్లేపల్లి రహదారిపై పెద్ద ఎత్తున రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మూడు నెలల పాటు కష్టపడి వడ్లను పండిస్తే నెల రోజులు అమ్ముకోవడం కోసం రైతులు ఎండనక వాననక కష్టపడాల్సిన పరిస్థితి వచ్చిందని, నెల రోజులు రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వడ్లు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా కింటాకు 7 కేజీల తరుగు తీయడం దారుణమని ఈ యొక్క విషయంపై అధికారులు చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పందించిన ఎమ్మార్వో, అగ్రికల్చర్, ఏవో, ఆర్ఐ అధికారులు స్పందించి నేడు సాయంత్రం కల్లా వడ్లు కొనుగోలు కొనడానికి చర్యలు తీసుకుంటామని రాస్తారోకో విరమించాలని వారి హామీ ఇచ్చారు. నేడు ప్రారంభించకపోతే రైతులను సమీకరించి హైవేపై పెద్ద ఎత్తున కార్యక్రమ నిర్మించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాసరి మహేందర్, మట్టా సుధాకర్, దదుదల వెంకన్న, అల్లి శ్రీను, దడిదల అశోక్, రవి, అన్నం శీను, సింహాద్రి, రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎం వెంకటాయపాలెంను మండల కేంద్రంగా ప్రకటించాలి

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సూచన

**విశ్వసేన వాయిస్, మే 19, ఖమ్మం:** పరిపాలన సౌలభ్యంలో భాగంగా నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడగా ఎం వెంకటాయపాలెం గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో గల కాశీరాజుగూడెం గ్రామంలో రైతులు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ సాదిక్ అలితో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పరిపాలన సౌలభ్యంలో భాగంగాఎం.వెంకటయ్యపాలెం గ్రామంను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు వసతులు, అందుబాటులో ఉంటాయని, తద్వారా ప్రజల ఇక్కట్లు దూరం అవుతాయని సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. నూతనంగా ఏర్పాటైన ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు హర్షణీయమని ఆయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఎం వెంకటయ్యపాలెం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని రైతులు ముక్తకంఠంతో నినదించారు. జాతీయ రహదారులైన 365ఏ ఈగ్రామం మీదుగా నేషనల్ హైవే వెళ్తుందని, అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ హైవే కూడా మంగళ గూడెం ప్రాంతం నుంచి తీర్థాల వైపుకు వెళుతున్న నేపథ్యంలో మండల కేంద్రం అనివార్యమని ఆయన ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లా కేంద్రంనీకి రెండు వెంకటాయపాలెం గ్రామాలు ఉన్నాయని, అర్బన్ ప్రాంతంలో గల వేపకుంట్ల గ్రామం చెంతన ఉండడంతో వేపకుంట్ల వెంకటాయపాలెం గా (వివిపాలెం ) అనే నామకరణంతో పిలుస్తారని, ఖమ్మం రూరల్ మండలంలో వెంకటాయపాలెం గ్రామం, ముత్తగూడెం గ్రామ చెంతనే వుండటం వలన ముత్తగూడెం, వెంకటాయపాలెం (ఎం వి పాలెం )అని నామకరణం ఉందని ఆయన పేర్కొన్నారు. గత రూరల్ మండలంలో 28 గ్రామ పంచాయతీలు గలవని అందులో 12 గ్రామపంచాయతీలు నూతన మున్సిపాలిటీ ఏదులాపురంలో అంతర్భాగమయ్యాయని, మూడు గ్రామాలు మినహాయించి 18 గ్రామాలు ఖమ్మం రూరల్ మండలంలో కొనసాగుతున్నాయని



ఆయన అన్నారు. ముత్తగూడెం, వెంకటాయపాలెం మండల కేంద్రంగా ప్రకటించాలని గతంలో అసెంబ్లీలో కూడా ప్రకటన చేశారని ఆయన గుర్తు చేశారు. ముత్తగూడం, వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 20 పడకల ప్రభుత్వ వైద్యశాల సేవలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వీటితోపాటు వెంకటాయపాలెం కేంద్రంగా ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్ నిర్మించి ప్రజలకు పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. పాలేరు నియోజకవర్గం, ఖమ్మం, ఏదులాపురం మున్సిపాలిటీ, రూరల్ మండలం జనాభా వివరాల అంశానికి వస్తే మొత్తం జనాభా 76, 357 మంది ఉన్నారని ఎస్ సి, ఎస్ టి జనాభాతో పోల్చి చూస్తే ముస్లిం మైనారిటీల సంఖ్యా బలం కూడా రూరల్ మండలంలో అధికంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటయ్యపాలెం సిపిఎం కార్యదర్శి వెంకట్రామయ్య, కాచిరాజుగూడెం న్యూ డెమొక్రసీ, మాస్ లైన్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, సిపిఎం కాచిరాజుగూడెం మాజీ గ్రామ అధ్యక్షులు తిరుమలయ్య గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# ఆసియా కప్ నుంచి భారత్ ఔట్



**విశ్వసేన వాయిస్, మే 19,** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్? ఇన్ ఇండియా- బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది ఆ వార్తలను ఖండించింది. కాగా, అంతకుముందు ఈ ఏడాది జరిగే ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు వెల్లడించాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు చెప్పాయి. ఇక, జూన్‌లో జరిగే మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా క్లారిటీ ఇచ్చారు. "ఈరోజు ఉదయం నుంచి, ఆసియా కప్ మరియు ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో పాల్గొనకూడదని నిర్ణయించినట్లు కొన్ని వార్తల నివేదికలు మా దృష్టికి వచ్చాయి. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదు. తదుపరి ఈవెంట్‌ల గురించి చర్చించలేదు లేదా అలాంటి చర్యలు తీసుకోలేదు. ఏం లేఖ రాయడం గురించి కూడా చెప్పలేదు. ఈ దశలో, మా ప్రధాన దృష్టి ఐపీఎల్?, పురుషులు- మహిళల తదుపరి ఇంగ్లాండ్ సిరీస్‌లపై ఉంది." అని క్లారిటీ ఇచ్చారు. అంతకుముందు, జమ్ముకశ్మీర్?లోని పహల్గాం ఉగ్ర దాడిలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్‌ను ఏకాకిని చేయాలనే ఉద్దేశంతోనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ ఈవెంట్లకు ఉన్న స్పాన్సర్లలో ఎక్కువ మంది భారత్‌కు చెందిన వారే. కాగా, భారత్-పాకిస్థాన్? మధ్య మ్యాచ్? లేకుండా ఆసియా కప్ ఉంటే, దాన్ని ప్రసారం చేసేందుకు బ్రాడ్‌కాస్టర్లు కూడా అంత ఆసక్తి చూపించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో టీమ్?ఇండియా లేకుండా ఆసియా కప్ టోర్నీని నిర్వహించడం అనేది సరైన నిర్ణయం కాదని ఏసీసీ భావించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాల అభిప్రాయపడ్డట్లు వార్తలు వచ్చాయి. 2023 ఆసియా కప్ ఎడిషన్‌పైనా భారత్-పాకిస్థాన్ సంబంధాలు ప్రభావం చూపిచాయి. ఆ ఎడిషన్?లో టోర్నీకి పాకిస్థాన్? ఆతిథ్యమిచ్చింది. ఆ దేశానికి వెళ్లేందుకు బీసీసీఐ ఒప్పుకోలేదు. దీంతో శ్రీలంక వేదికగా భారత్ మ్యాచ్‌లను ఏర్పాటు చేశారు. మామూలుగానే ఇండియా-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగట్లేదు. కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఆడుతున్నాయి. ఇప్పుడు ఆసియా కప్ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించిన నేపథ్యంలో టోర్నీని వాయిదా వేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

# శ్రేయస్ అయ్యర్ అరుదైన ఘనత



**విశ్వసేన వాయిస్, మే 19,** పంజాబ్? కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన ఘనతను సాధించాడు. 3 ఫ్రాంచైజీలను ఐపీఎల్? ప్లేఆఫ్‌కు తీసుకెళ్లిన మొదటి కెప్టెన్‌గా శ్రేయస్ నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించి ప్లే ఆఫ్స్?కు చేరుకుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్?లో ఆడనుంది. పంజాబ్ చివరిసారిగా 2014లో ప్లేఆఫ్‌కు చేరి ఫైనల్‌లో తలపడింది. అయితే, టైటిల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోయింది. పంజాబ్ కింగ్స్?కు మొదటిసారి నాయకత్వం వహిస్తున్న శ్రేయస్ అయ్యర్ జట్టును ప్లేఆఫ్స్?కు తీసుకెళ్లాడు. గతేడాది కేకేఆర్ తరఫున టైటిల్ గెలుచుకున్నాడు. 2020 సీజన్‌లో ముంబయి ఇండియన్స్?తో జరిగిన ఫైనల్‌తో సహా రెండు సందర్భాల్లో దిల్లీ క్యాపిటల్స్‌ను ప్లేఆఫ్‌కు తీసుకెళ్లాడు. ఈ ఏడాది మెగా వేలానికి ముందే శ్రేయస్ కేకేఆర్?ను విడిచిపెట్టాడు. గత సీజన్?లో కోల్?కతాకు టైటిల్‌కు వచ్చినప్పటికీ, తనకు తగిన క్రెడిట్ లభించలేదని శ్రేయస్ అన్నాడు. ఈ కారణం వల్ల ఐపీఎల్? 2025 మెగా వేలంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వేలానికి ముందు పంజాబ్ కింగ్స్?కు ఆస్ట్రేలియా బ్యాటర్ రికీ పాంటింగ్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది. ఇదివరకే దిల్లీ కేపిటల్స్ తరఫున వీరి మధ్య భాగస్వామ్య ఉండడం వల్ల అయ్యర్‌ను కెప్టెన్‌గా తీసుకోవడానికి రికీ పాంటింగ్ ఆసక్తి చూపించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లకు శ్రేయస్‌ను కొనుగోలు చేసింది. దీంతో చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా శ్రేయస్ నిలిచాడు. ఈ సీజన్‌లోని ఇతర ఖరీదైన ఆటగాళ్ల కాకుండా, అయ్యర్ కెప్టెన్‌గా, బ్యాటర్?గా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో శ్రేయస్ 48.33 సగటుతో 435 పరుగులు చేశాడు. ఈ సీజన్?లో 174.70 స్ట్రైక్ రేట్‌తో 4 హాఫ్ సెంచరీలు చేసి నిలకడగా రాణిస్తున్నాడు. లఖనవూ సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ (34) తర్వాత ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన రెండవ ఆటగాడిగా శ్రేయస్ (27) నిలిచాడు. ఈ సీజన్?లో పంజాబ్ తొలి ఐపీఎల్? టైటిల్‌ను లక్ష్యంగా పరుగులు పెడుతోంది. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో 17 పాయింట్లు సాధించింది. ఇంకా 2 మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం గమనార్హం. ఫైనల్‌కు చేరుకునే అవకాశాన్ని మెరుగుపరచడానికి పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలవాలని పంజాబ్ లక్ష్యంగా చేసుకుంది. శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు తమ తొలి టైటిల్‌ను అందించగలరా లేదా అని క్రికెట్ అభిమానులు వేచి చూస్తున్నారు.

# విరాట్ కోహ్లీ టీ20 రికార్డును బ్రేక్ చేసిన శుభ్‌మన్ గిల్



**విశ్వసేన వాయిస్, మే 19,** ఐపీఎల్ 2025లో అద్భుతంగా పరుగులు సాధిస్తూ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేశాడు. టీ20 క్రికెట్‌లో 5000 పరుగులు సాధించి రికార్డు సృష్టించాడు. 5 వేల టీ20 పరుగులు చేసిన అత్యంత వేగవంతమైన భారత ఆటగాళ్ల జాబితాలో శుభ్‌మన్ గిల్ రెండో స్థానంలో ఉన్నాడు. ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. గుజరాత్ టైటాన్స్ ముందు 200 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆ లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్ టైటాన్స్ వికెట్ కోల్పోకుండానే దానిని చేరుకుంది. గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ ప్రారంభించిన సాయి సుదర్శన్ శుభ్‌మన్ గిల్ వికెట్ కోల్పోకుండా లక్ష్యాన్ని చేరుకున్నారు. గుజరాత్ టైటాన్స్ కేవలం 19 ఓవర్లలోనే విజయ లక్ష్యాన్ని చేరుకుంది. సాయి సుదర్శన్ 61 బంతుల్లో 108 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ 53 బంతుల్లో 93 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ 3 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ టీ20 మ్యాచ్‌లలో 5 వేల పరుగుల మైలురాయిని దాటాడు. శుభ్‌మన్ గిల్ విరాట్ కోహ్లీ గత రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ 167 ఇన్నింగ్స్‌లలో 5000 టీ20 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ ఇప్పుడు 154 ఇన్నింగ్స్‌లలో 5000 టీ20 పరుగులు చేశాడు. టీ20ల్లో అత్యంత వేగంగా 5000 పరుగులు చేసిన భారత ఆటగాడు కేఎల్ రాహుల్. కేఎల్ రాహుల్ 143 ఇన్నింగ్స్‌లలోనే ఈ మైలురాయిని సాధించి మొదటి స్థానంలో నిలిచాడు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# రాజ్ సమంతల వ్యవహారం



**విశ్వసేన వాయిస్, మే 19,** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి రోజుకో న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. మూవీస్ విషయం పక్కన పెడితే ఎక్కువగా తన వ్యక్తిగత విషయాలు ఏదో ఓ రూమర్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సామ్ రెండో పెళ్లికి సిద్ధమైనట్లు, దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస వార్తలు ప్రచారం అవుతున్నాయి. సమంత ఎక్కడ ఉంటే అక్కడ రాజ్ ఉంటున్నాడు.దీంతో నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు.ఐకానీ రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్ట్‌లు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడేవారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. మొన్నటి వరకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేని శ్యామలి, సామ్-రాజ్ డేటింగ్ రూమర్స్ మొదలైనకానుండే సడన్ గా పోస్టులు పెడుతుంది. దీంతో ఆమె వీరిద్దరిని ఉుదేశించే పెడుతున్నట్లుగా కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# మహాభారతంలో కృష్ణుడి పాత్రచేయాలని ఉంది



**విశ్వసేన వాయిస్, మే 19,** జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వత దేవర-2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకున్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్ననే త్రిబుల్ ఆర్ కాన్సర్ట్ లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొంటున్నాడు.